క్లుప్తంగా

వైఎస్సార్ బీమా తక్షణ సహాయం



మృతుడి భార్యకు నగదు అందజేస్తున్న నాయకులు

జామి: మండలంలోని భీమసింగి పంచాయతీ చిల్లపాలెం గ్రామానికి చెందిన ఎంట్రెడ్డి పోతురాజు అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. ఆయన భార్య తోటమ్మకు వైఎస్సార్ బీమా తక్షణ సహాయం కింద సచివాలయ కన్వీనర్ మజ్జి హరికృష్ణ, గ్రామ పెద్ద జొన్నాడ సత్యంనాయుడు రూ.10 వేలు బుధవారం అందజేశారు.అనంతరం భీమసింగిలో నూతన పింఛన్లను లబ్ధిదారులకు వారు పంపిణీ చేశారు. మాజీ ఎంపీటీసీ సింగారపు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

రూ.4 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం



రోడ్డు పనులను పరిశీలిస్తున్న నాయకుడు అప్పలరాజు

గుర్ల: మండలంలోని అచ్యుతాపురంలో సుమారు రూ.4 లక్షలతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నామని ఎంపీటీసీ అట్టాడ సంధ్యారాణి తెలిపారు. మండల పరిషత్ నిధులతో వంద మీటర్ల పొడవున సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. పనులను వైఎస్సార్‌సీపీ నాయకుడు అట్టాడ అప్పలరాజు, సచివాలయ సిబ్బంది పరిశీలించారు.

చెత్త సేకరణ బుట్టల పంపిణీ



చెత్త సేకరణ బుట్టలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ చలంనాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు

బొండపల్లి: మండలంలోని 28 గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం సరఫరా చేసిన 21,622 చెత్తసేకరణ బుట్టలను మండలంలోని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చల్లా చలంనాయుడు,జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికీ తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు రెండు చొప్పున బుట్టలు అందజేయాలని సూచించారు. రాచకిండాం పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్ గొల్లు సతీష్, ఈఓపీఆర్డీ సుగుణాకరరావు, ఏఓ డి.వెంకటరమణ పాల్గొన్నారు.

సీఎంకు కృతజ్ఞతలు

శృంగవరపుకోట: అసోసియేషన్ రికగ్నైజేషన్ కోసం, ఉద్యోగుల సమస్యలపై చర్చించే వేదిక కావాలని నేషనల్ మజ్దూర్ యూనియన్(ఎన్ఎంయూ) పలు ధపాలు చేసిన వినతులపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్పందించడంపై ఎస్.కోట డిపో ఎన్ఎంయూ నేతలు హర్షం వ్యక్తం చేశారు. 105/2020 గుర్తింపు సంఘంగా ఈనెల 12న జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీ సంబంధిత పత్రాలను ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావుకు అందచేసినందుకు డిపో సెక్రటరీ ఏ.రాజయ్య, ప్రెసిడెంట్ జివి.రమణ, జాయింట్ అసిస్టెంట్ సెక్రటరీలు పి.కె.రావు, టి.సతీష్, వి.రాము తదితరులు కార్మికులకు మిఠాయిలు పంచిపెట్టారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

16న మండల సర్వసభ్య సమావేశం

మెంటాడ(గజపతినగరం రూరల్): ఈనెల 16న గజపతినగరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కిశోర్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించే ఈ సమావేశానికి ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. మండల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు హాజరుకావాలని కోరారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

- నూతన పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



కొత్తవలస: లబ్ధిదారులకు పింఛన్ డబ్బులు అందజేస్తున్న,ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు,నాయుడు బాబు తదితరులు

కొత్తవలస: ప్రజా సంక్షేమానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని, ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతుండడంతో పేద ప్రజలంతా సంతోషంగా ఉన్నారని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని 18 గ్రామ సచివాలయాల పరిధిలో మంజూరైన 397 నూతన పింఛన్లను లబ్ధిదారులకు ఎంపీడీఓ వై.పద్మజ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం పంపిణీ చేశారు. ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమా నికి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుతో పాటు రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కొత్తగా ఎవరికైనా పింఛన్ కోసం దరఖాస్తు చేసుకుంటే, ఆ గ్రామంలో పాత పింఛన్‌దారు ఎవరైనా మరణిస్తేకాని పింఛన్ మంజూరయ్యేదికాదని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో పార్టీ, ప్రాంతం,వర్గం అనే తారతమ్యాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా పింఛన్లు అందిస్తున్నామన్నారు. అవ్వా,తాతలు, దివ్యాంగులు, వితంతువులకు ప్రతీ నెల ఒకటో తేది తెల్లవారు జామునే వలంటీర్లు తలుపుతట్టి పింఛన్ అందిస్తున్నారని చెప్పారు.నెక్కల నాయుడుబాబు మాట్లాడుతూ ఎన్నికల హామీలను సీఎం జగన్ తూచాతప్పక అమలు చేస్తున్నారని అన్నారు. జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి,వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బొంతల వెంకటరమణ, కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ రామస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు పి.ఎస్.ఎన్.పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

మడం తిప్పని వ్యక్తి సీఎం జగన్

గంట్యాడ: మాట ఇస్తే మడం తిప్పని వ్యక్తి సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి అని ఎంపీపీ పీరుబండి హైమావతి అన్నారు. మండలానికి కొత్తగా మంజూరైన 338 పింఛన్ల ను మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదా రులకు బుధవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలకు లంచం ఇస్తే కాని పింఛన్ మంజూరు చేసేవారు కాదని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా, పారదర్శకంగా పథకాలు అందుతున్నాయన్నారు. ఎంపీడీఓ భానోజీరావు, జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, నాయకులు లచ్చిరెడ్డి కృష్ణ, కిలపర్తి అప్పలనాయుడు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు

గుర్ల: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్ అందిస్తున్నామని జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు పొట్నూరు సన్యాసినాయుడు అన్నారు. మండలంలోని భూపాలపురం, పాలవలసలో నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు బుధవారం పంపిణీ చేశారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బొండపల్లి మండలంలో...

బొండపల్లి: మండలంలోని బోడసింగిపేట,అంబటివలస గ్రామాల్లో నూతనంగా మంజూరైన 30 పింఛన్లను లబ్ధిదారులకు స్థానిక ప్రజాప్రతినిధులు, వలంటీర్లు,నాయకులు బుధవారం పంపిణీ చేశారు. బోడసింగిపేట వైఎస్సార్‌సీపీ నాయకులు బోడసింగి జగదీశ్వర్రావు,అంబటివలససర్పంచ్ ఎస్.కసవయ్య, ఎంపీటీసీ తాళ్లపూడి అప్పలనాయుడు, నాయకులు రౌతు చిన్న,ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జామిలో..

జామి: మండలకేంద్రం జామిలో నూతన పింఛన్లను సర్పంచ్ చిప్పాడ లక్ష్మి, ఉప సర్పంచ్ అల్లు పద్మ బుధవార పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జామిసచివాలయం-1లో 18 మందికి, సచివాలయం-2 పరిధిలో 11 మందికి, సచివాలయం-3 పరిధిలో 11 మందికి పింఛన్ మంజూరైందని తెలిపారు.ఈఓపీఆర్డీ శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికం

దత్తిరాజేరు: అర్హతే ప్రామాణికంగా పథకాలు మంజూరు చేస్తున్నామని జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి తెలిపారు. పెదమానాపురంలో నూతన పింఛన్లను సర్పంచ్ గొటివాడ దాసుతో కలిసి బుధవారం పంపిణీ చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన పింఛన్లను ప్రజాప్రతినిధులు, నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు.

మెరకముడిదాంలో...

మెరకముడిదాం: మండల కేంద్రంలో 38 మందికి మంజూరైన నూతన పింఛన్లను వైఎస్సార్‌సీపీ నాయకుడు, క్షత్రియ కార్పొరేషన్ మెంబర్ కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్ స్థానిక సచివాలయంలో బుధవారం పంపిణీ చేశారు. నాయకులు లెంక భాస్కరరావు, కేతవరపు జగదీష్ పాల్గొన్నారు.



గంట్యాడ: మండల పరిషత్ కార్యాలయంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ హైమావతి,నాయకులు



దత్తిరాజేరు: పెదమానాపురంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ రాజేశ్వరి



బొండపల్లి: బోడసింగిపేటలో పింఛన్ నగదు అందజేస్తున్న నాయకులు, వలంటీర్లు



గుర్ల: భూపాలపురంలో వృద్ధుడికి పింఛన్ అందజేస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, సచివాలయ సిబ్బంది



గుర్ల: పాలవలసలో పింఛన్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు సన్యాసినాయుడు



జామి: జామిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ లక్ష్మి, ఉపసర్పంచ్ పద్మ



మెరకముడిదాం: వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న ప్రసాద్, తదితరులు

వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి



మాట్లాడుతున్న ఎస్ఐ సన్యాసినాయుడు

చీపురుపల్లి: వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండపాల ఏర్పాటు చేసి వేడుకలు నిర్వహించేవారు తప్పని సరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్ఐ ఏ.సన్యాసినాయుడు స్పష్టం చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేసేవారంతా కమిటీలుగా ఏర్పడి తమ పూర్తి వివరాలతో మైక్ నిర్వహణ కోసం అనుమతులు పొందాలన్నారు. మండపాలు ప్రైవేటు స్థలాల్లో మాత్రమే ఏర్పాటు చేయాలని, పబ్లిక్ స్థలాలు, రోడ్లకు అడ్డంగా ఏర్పాటు చేయకూడదని సూచించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా, నిమజ్జనం సమయాల్లో అల్లర్లు జరగకుండా బాధ్యత వహిస్తామని కమిటీ సభ్యులు డిక్లరేషన్ ఇవ్వాలన్నారు.వినాయక విగ్రహం ఎత్తు, ఎన్ని రోజులు ఉత్సవాలు నిర్వహిస్తారు, నిమజ్జనం ఎప్పుడు చేస్తారు, కమిటీ సభ్యుల ఫోన్ నంబర్లు తదితర వివరాలను ఆయా ప్రాంతాల్లో ఉండే సచివాలయ మహిళా పోలీసులతో పాటు, పోలీస్ స్టేషన్‌కు ముందుగానే ఇవ్వాలన్నారు.

శిక్షణను సద్వినియోగించుకోవాలి



టైలరింగ్ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న జెడ్పీటీసీ, తదితరులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగించుకొని, స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలని జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు సూచించారు. గరివిడిలో భారత్ డైనమిక్ లిమిటెడ్ సహకారంతో మహిళలకు మూడు నెలల పాటు నిర్వహించిన టైలరింగ్ శిక్షణ బుధవారంతో ముగిసింది. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు స్థానిక సమాఖ్య కార్యాలయంలో సిర్టిఫికెట్లు అందజేశారు. ఏపీఎం ఎల్.పద్మ, గరివిడి వెలుగు ఏరియా కో-ఆర్డినేటర్ బి.బంగారమ్మ పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామికి అభిషేకాలు

జామి: అన్నంరాజుపేట పంచాయతీ మధుర గ్రామం పుష్పగిరిలోని పురాతన వేణుగోపాల స్వామి ఆలయంలో పవిత్రోత్సవాల్లో కొనసాగుతున్నాయి. స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు ఫణిహారం సీతరామచార్యుల ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పూజలు, 108 కలశాలతో అభిషేకాలు చేశారు.అనంతరం స్వామివారి తిరువీధి నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలను విస్తృతం చేయండి



క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న లయన్స్‌క్లబ్ గవర్నర్ గోపాలరావు

చీపురుపల్లి: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని లయన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ ఏ.గోపాలరావు సూచించారు. మంగళవారం రాత్రి చీపురుపల్లి లయన్స్, స్టార్స్ లయన్స్‌క్లబ్‌లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. క్లబ్‌ల ఆధ్వర్యంలో చక్కని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తే నిధుల సహకారం కూడా అందిస్తామన్నారు. ఉక్రెయిన్‌లో సంభవించిన భూకంపంలో మృతి చెందిన కుటుంబాలకు లయన్స్ క్లబ్ నుంచి రూ.1.10 లక్ష డాలర్లు సహకారం అందజేసినట్లు చెప్పారు. అనంతరం బెల్లాన సింహాచలం మెమోరియల్ వెల్ఫేర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన షటిల్ పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ ప్రతినిధులు ప్రసాద్, సూర్యప్రకాష్, బెల్లాన వంశీకృష్ణ, దుర్గారావు, ఎస్.సన్యాసిరావు, స్వరూప్, శ్రీధర్, రమేష్ పాల్గొన్నారు.

కేవీకే ఏర్పాటుకు రైతులు సహకరించాలి



రైతులతో సమావేశమైన ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు

దత్తిరాజేరు: మండలంలోని చినచామలాపల్లి కొండ వద్ద 50 ఎకరాల్లో కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) ఏర్పాటుకు రైతులు సహకరించాలని ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు కోరారు. చినచామలాపల్లి, ఇంగిలాపల్లి,గదబవలస గ్రామాల రైతులతో మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. కొద్ది రోజుల క్రితం జేసీ మయూరి అశోక్ కేవీకే ఏర్పాటు కోసం చినచామలాపల్లి కొండ వద్ద స్థల పరిశీలన చేశారని, జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు అనువుగా ఉన్నట్లు ఉన్నతాధికారులకు ఆయన నివేదిక పంపించారని చెప్పారు. ఇక్కడ ప్రభుత్వ భూమి 30 ఎకరాలు ఉందని, మిగిలిన 20 ఎకరాల జిరాయితీ, డీపట్టా భూములకు సంబంధించిన రైతులకు తగిన నష్ట పరిహారం అందజేస్తుందని తెలిపారు. జిల్లాకు చెందిన కేవీకే నిర్మాణం ఇక్కడ చేపట్టడం వల్ల ఈప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.స్థలం ఇచ్చేంచేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని రైతులు చెప్పడంతో ఎంపీపీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, తహసీల్దార్ గురుమూర్తి, డిప్యూటీ తహసీల్దార్ రమేష్ పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'పై అవగాహన



కొత్తవలస: వైద్య సిబ్బంది, వలంటీర్లకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి సీతల్‌వర్మ



జామి: విజినిగిరిలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సతీష్



గంట్యాడ: మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీపీ హైమావతి

కొత్తవలస: 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంపై ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, వలంటీర్లు, వైద్య సిబ్బందికి స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి సీతల్‌వర్మ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుంచి 30వ తేదీ వరకు గ్రామాల్లో ప్రజల ఆరోగ్యంపై ఇంటింట సర్వే చేసి వారి ఆరోగ్య సమాచా రాన్ని ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి, ఈనెల 30 వ తేదీ నుంచి అక్టోబర్ నెలాఖరు వరకు గ్రామాల్లో నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష మెగా క్యాంపులకు తీసుకువెళ్లి వైద్యం అందించాలని సూచించారు. ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తోందని చెప్పారు. ఎంపీడీఓ వై.పద్మజ, జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

జామి: ఈనెల 16వ తేదీ నుంచి నిర్వహించనున్న జరగనున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ ఎం.సతీష్ కోరారు. విజినిగిరి సచివాలయంలో వలంటీర్లు , వైద్య, సచివాలయ సిబ్బందితో సర్పంచ్ కిలారి సూర్యారావు ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఇంటింట ఆరోగ్య సర్వేపక్కాగా చేపట్టాలని సూచించారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

గంట్యాడ: ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నదే లక్ష్యంగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోందని ఎంపీపీ పీరుబండి హైమావతి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులకు 'జగనన్న ఆరోగ్య సురక్ష'పై బుధవారం అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఆరోగ్యసర్వే అనంతరం స్పెషలిస్టు వైద్యులతో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యసేవలు అందించనున్నట్లు చెప్పారు. జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఎంపీడీఓ భానోజీరావు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

పశువైద్యశాలల్లో తనిఖీలు



గంట్యాడలో రికార్డులు పరిశీలిస్తున్న జేడీ విశ్వేశరరావు

గంట్యాడ: స్థానిక ప్రాంతీయ పశు వైద్యశాలతో పాటు, నరవ గ్రామీణ పశు వైద్య కేంద్రం, నీలావతి, పెణసాం, బుడతానపల్లి పశు వైద్య కేంద్రాల్లో పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ ఏ.విశ్వేశరరావు బుధవారం తనిఖీలు నిర్వహించారు. రికార్డులను పరిశీలించిన అనంతరం సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ వాహనాలు(అంబులెన్స్) సేవలను పాడిరైతులు వినియోగించుకునేలా సంబంధిత టోల్‌ఫ్రీ నంబర్ 1962 పై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ఆయన వెంట ఏడీ రెడ్డి కృష్ణ, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు

కొత్తవలస: స్థానిక ఉన్నత పాఠశాలలో 625 మంది విద్యార్థులకు 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో భాగంగా పీహెచ్‌సీ వైద్యాధికారి డి.సీతల్‌వర్మ, వైద్య సిబ్బంది బుధవారం వివిధ వైద్యపరీక్షలు చేశారు. ఒకరికి శస్త్రచికిత్స అవసరమైనట్లు గుర్తించారు. అలాగే ఆప్తాలమిక్ ఆఫీసర్ సీహెచ్.ఈశ్వరరావు విద్యార్థులకు కంటిపరీక్షలు చేసి 26 మందికి కళ్లద్దాలు అవసరమని గుర్తించామని తెలిపారు. ఏఎన్ఎంలు రమణమ్మ, హెల్త్ అసిస్టెంట్ ప్రసాదరావు, హెచ్ఎం సీహెచ్.ఈశ్వరరావు పాల్గొన్నారు.

ధర్మవరంలో మెగా వైద్యశిబిరం

శృంగవరపుకోట: మండలంలోని ధర్మవరం గ్రామంలో సత్యసాయి సేవాట్రస్టు, కోలపర్తి ఆస్పత్రి సౌజన్యంతో బుధవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు.శిబిరంలో వైద్యులు పి.వరలక్ష్మి, అనంత్, ప్రసన్న సుమారు 300 మందికి ఈసీజీ, బీపీ, షుగర్, హెచ్‌బీ, క్యాన్సర్ నిర్ధారణ వంటి పరీక్షలు ఉచితంగా చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే ఎస్.కోట పట్టణంలోని గొల్లవీధిలో అమ్మ సేవా ట్రస్ట్ సౌజన్యంతో ఎన్ఆర్ఐ ఆస్పత్రి వైద్య శిబిరం నిర్వహించింది. ప్రజలకు వైద్యపరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

పోరలిలో నేత్ర వైద్యశిబిరం

దత్తిరాజేరు: మండలంలోని పోరలి గ్రామంలో సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు సాయికుమార్ ఆధ్వర్యంలో బుధవారం నేత్రవైద్య శిబిరం నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి వైద్యులు 63 మందికి నేత్ర పరీక్షలు చేసి 31 మందిని శస్త్ర చికిత్స లకు ఎంపిక చేశారు. వీరికి ఉచితంగా విశాఖపట్నంలోని శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రిలో శస్త్రచికిత్సలు చేయించనున్నట్లు క్యాంప్ కో-ఆర్డినేటర్ వెంకటరమణ తెలిపారు.

పేదల ఆర్థికాభివృద్ధికి పథకాలు దోహదం

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కడుబండి



వృద్ధురాలికి పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే హైమావతి

శృంగవరపుకోట: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్నాయని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం సాయంత్రం ఎస్.కోట మేజర్ పంచాయతీలోని సచివాలయం-2 పరిధి కాపువీధి, బ్రాహ్మణ వీధి, వేమలివీధి, మెయిన్‌రోడ్డు ప్రాంతాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గడప గడపకూ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతీ కుటుంబానికి పథకాల ద్వారా కలిగిన లబ్ధిని వివరించారు. అంగన్‌వాడీల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఇచ్చే పౌష్టికాహారం నుంచి అమ్మ ఒడి, చేయూత, గోరుముద్ద, విద్యా దీవెన, వసతి దీవెన, విదేశీ విద్యాకానుక, ఫీజు రీయింబర్స్ మెంట్, రైతు భరోసా, ఆరోగ్యశ్రీ, ఇళ్లపట్టాలు, గృహాలు, కులవృత్తుల వారికి ఆర్థికసాయం ఇలా అన్ని వర్గాల వారి సంక్షేమం కోసం దళారులు లేకుండా, పారదర్శకంగా పథకాలు అందిస్తున్నామని చెప్పారు. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని లూటీ చేసిన పెత్తందారు లైన ప్రతిపక్ష పార్టీల నాయకులు సిగ్గులేకుండా ఊళ్లలోకి వస్తున్నారన్నారు. వారిని నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ ఫోక్ అకాడమీ డైరెక్టర్ వి.రాంబాబు, జేసీఎస్ ఇన్‌చార్జి వి.సతీష్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ డి.పార్వతి, వార్డు సభ్యులు మజ్జి శేఖర్, కె.భారతి, కె.ఈశ్వరి, గనివాడ శ్రీను, ఎంపీటీసీ కె.అప్పయ్య, నాయకులు ఆవాల కృష్ణ, చింతల నారాయణమూర్తి, ఎస్.గణేష్, ఎన్.శ్రీను, నాగరాజు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

మండలస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు



వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

దత్తిరాజేరు: మరడాం ఉన్నత పాఠశాల వేదికగా బుధవారం నిర్వహించిన మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలను ఎంఈఓ-2 సుధాకర్ ప్రారంభించారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో నిర్వహిస్తున్న వివిధ ఆటల పోటీల్లో 9 ఉన్నత పాఠశాలలకు చెందిన 300 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఇక్కడ విజేతలుగా నిలిచిన వారిని నియోజకవర్గస్థాయి పోటీలకు పంపిస్తామని చెప్పారు. హెచ్ఎం బంగార్రాజు, వివిధ పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.